క్లుప్తంగా

శానిటేషన్ కార్మికుల వేతనాలు విడుదల

నల్లగొండటౌన్: ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని శానిటేషన్ కార్మికులకు రెండు నెలల వేతనాలను వారి ఖాతాల్లో ఏజెన్సీ జమ చేసింది. రెండు రోజులుగా కార్మికులు వేతనాల కోసం ఆందోళన చేయడంతో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి చొరవతో సంబంధిత కాంట్రాక్టు ఏజెన్సీ నిర్వాహకులు స్పందించారు. శనివారం 35 మంది కార్మికులకు వారి వేతనాలను ఏజెన్సీ నిర్వాహకులకు జమ చేశారు.

సంఘటన్ మహిళా అధ్యక్షురాలిగా రమాదేవి


రమాదేవి

నల్లగొండ టౌన్ : రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా నల్లగొండ పట్టణానికి చెందిన పాలకూరి రమాదేవి నియమకమయ్యారు. ఈమేరకు జాతీయ అధ్యక్షుడు రమేష్‌చంద్ర దివేది ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర అధ్యక్షురాలు మద్దూర భార్గవిరెడ్డి శనివారం ఆమెకు నియామకపత్రం అందజేశారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

కేతేపల్లి: మండలకేంద్రానికి చెందిన చల్ల సుజాత ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఆమె కుటుంబ సభ్యులు శ్యాంసుందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే ఈవైద్య శిభిరంలో హైదరాబాద్, నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రులు వైద్యులు, సిబ్బంది పాల్గొని వివిధ రకాల జబ్బులకు, కంటి సమస్యలు ఉన్న వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ఆయన తెలిపారు.

వర్షానికి కూలిన చేనేత కార్మికుడి ఇల్లు

చండూరు : ఎడతెరపీ లేకుండా కురుస్తున్న వర్షానికి చండూరు పట్టణంలో మార్కండేయ ఆలయానికి సమీపంలో నివాసం ఉంటున్న రుద్ర శేఖర్ చేనేత కార్మికుడి మిద్దె ఇల్లు కూలిపోయింది. ఇంట్లో ఉన్న నిత్యావసర సరుకులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలని బాధిత కుటుంబం కోరుతుంది.

పర్యావరణాన్ని కాపాడాలి


చండూరు : మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ

చండూరు : చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని చండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న కోరారు. ఆమె శనివారం చండూరు మున్సిపల్ పరిధిలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆర్డీఓ సుబ్రహ్మణ్యంతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దోటి సుజాత, తహసీల్దార్ దశరథ, మున్సిపల్ కమిషనర్ మణికరణ్, మున్సిపల్ మేనేజర్ అరుణ కుమారి, అరవింద్ రెడ్డి పాల్గొన్నారు.

అమ్మమాట అంగన్‌వాడీ బాట


ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

నకిరేకల్: నకిరేకల్ మండలం మంగళపల్లి, చందుపట్ల గ్రామాల్లోని అంగన్ వాడీ కేంద్రాల్లో శనివారం అమ్మ మాట – అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఆయా కేంద్రాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ప్రేమలత, పార్వతమ్మ, నాగమణి పాల్గొన్నారు.

గుండెపోటుతో సూపరింటెండెంట్ మృతి

నార్కట్‌పల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కోమటి ప్రదీప్‌కుమార్ (56) శుక్రవారం రాత్రి గుండె పోటుతో హైదరాబాద్‌లోని తన నివాసంలో మృతి చెందాడు. శనివారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ప్రదీప్‌కుమార్ చిత్ర పటానికి మాజీ ఎంపీపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యాలయం సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, మాజీ ఎంపీటీసీలు పుల్లెంల ముత్తయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, చిరుమర్తి యాదయ్య, దుబ్బాక శ్రీదర్, వాజిద్‌అలీ, అలుగుబెల్లి సత్తిరెడ్డి, పుల్లెంల అచ్చాలు, గోసుల భద్రచలం, ఏపీఓ యాదయ్య, శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

ముమ్మరంగా సాగు వివరాల నమోదు

- సర్వే నంబర్ల వారీగా రైతుల డేటా సేకరణ
- ట్యాబ్‌లలో నమోదు చేస్తున్న ఏఈఓలు
- స్వచ్ఛందంగా తెలియజేయాలంటున్న అధికారులు


శివనేనిగూడెంలో పంటల వివరాలు నమోదు చేస్తున్న ఏఈఓ మనీషా(ఫైల్)

చిట్యాల: పంటల సాగు నమోదు కార్యక్రమాన్ని గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు పదిహేను రోజులుగా ముమ్మరంగా చేపడుతున్నారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీలు, చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో వానాకాలం వ్యవసాయ సీజన్‌లో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను వ్యవసాయ క్లస్టర్ల వారీగా వ్యవసాయ విస్తరణ అధికారులు(ఏఈఓ) క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఆయా భూముల్లో సాగు చేస్తున్న పంటల వివరాలను ఏఈఓలు ట్యాబ్‌లలో నమోదు చేస్తున్నారు. రైతుల వివరాలు, వ్యవసాయ భూముల సర్వే నంబర్ల వారీగా పంటల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు.

పంటల నమోదుతో..

రైతులు తాము పండించే పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకుంటే పంటలను విక్రయించే సమయంలో ప్రభుత్వం అందించే మద్దతు ధర లభిస్తుంది. అంతేకాకుండా అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితిలో పంట నష్టం జరిగినప్పుడు ప్రభుత్వానికి పంట నష్టం వివరాలు తెలుసుకోవడం సులభమవుతుంది. తద్వారా రైతులకు ప్రభుత్వం తగిన పరిహారం అందించే అవకాశం ఉంటుంది. పంటల వివరాలు ఉంటే ఆయా పంటలకు సంబంధించిన ఎరువులు, విత్తనాలను ప్రభుత్వం తగిన అంచనాతో సరఫరా చేసే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా పండించిన పంట అమ్ముకోవడానికి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా తగిన మార్కెటింగ్‌సౌకర్యం ప్రభుత్వం, అధికారులు ఏర్పాటు చేసే వీలుంటుంది.

చిట్యాల మండలంలో..

చిట్యాల మండలంలో ఈ వానాకాలం సీజన్‌లో సుమారు 20 వేల ఎకరాల్లో పత్తి పంట, మరో 17 వేల ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేయనున్నారు. అయితే ఇప్పటి వరకు 15 రోజులుగా వ్యవసాయ విస్తరణ అధికారులు చేపట్టిన పంటల నమోదు కార్యక్రమంలో 20 వేల ఎకరాల్లో పత్తి పంట, రైతుల, వ్యవసాయ భూముల సర్వే నంబర్ల వివరాలను సేకరించారు. కాగా వరి పంటకు సంబంధించి సుమారుగా ఏడు వేల ఎకరాల వివరాలను అధికారులు సేకరించారు. మిగిలిన పంటల వివరాలను నమోదు సైతం వేగవంతంగా చేపట్టనున్నట్లు వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. రైతులు తమ వ్యవసాయ భూముల్లో చేపడుతున్న పంటల వివరాలను స్వచ్ఛందంగా తెలియజేయాలని వ్యవసాయ అధికారులు కోరుతున్నారు.

పంటల నమోదు చేయించుకోవాలి



ప్రస్తుత వానాకాలం వ్యవసాయ సీజన్‌లో పంటల నమోదు కార్యక్రమాన్ని పదిహేను రోజుల క్రితం ప్రారంభించాం. పంటల సాగు వివరాలను ఏఈఓలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. రైతులు తాము పండించే పంటల వివరాలు నమోదు చేయించుకుంటే ధాన్యం అమ్మకం చేసినప్పుడు మద్దతు ధర పొందే అవకాశం ఉంటుంది.

– పగిడిమర్రి గిరిబాబు, మండల వ్యవసాయ అధికారి, చిట్యాల

పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి


దామెరబీమనపల్లిలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు లచ్చిరాం

మర్రిగూడ: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల నోడల్ అధికారి బిట్టు శ్రీను, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మల్లమ్మ, మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు కోరారు. మండలంలోని దామెరబీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉడావత్ లచ్చిరాం, ఉపాధ్యాయులు కొండ శ్రీను, అమీనా, తల్లిదండ్రులు అరుణ, ధనమ్మ, పద్మ, రమేష్, దుర్గ, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

కొండూరులో..

మండలంలోని కొండూరు ప్రాథమికొన్నత పాఠశాలలో శనివారం పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేయగా దివిస్ కంపెనీ సభ్యులు వాటర్ బాటిళ్లు అందచేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్.శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు లక్పతి పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయం సరికాదు

నకిరేకల్ : అంగన్‌వాడీల్లో మూడో తరగతి వరకు నిర్వహించాలనే ప్రభుత్వ ప్రతిపాదన సరికాదని టీఎస్ యూటీఎఫ్ నకిరేకల్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహ్మామూర్తి, శ్రీనివాస్ అన్నారు. నకిరేకల్‌లో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలల్లోనే పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలి


మాట్లాడుతున్న ఎంఈఓ బాలాజీనాయక్

మిర్యాలగూడ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఈఓ బాలాజీనాయక్ కోరారు. శనివారం దామరచర్ల మండలంలోని కల్లేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాఠశాల కమిటీ చైర్మన్ ధీరావత్ బుజ్జిలింగానాయక్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించి వారి భవిష్యత్‌కు మంచి మార్గం చూపించాలన్నారు. బంగారు మైసమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఒక విద్యా వలంటీర్‌ను నియమించి చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తీర్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాలోతు జనార్దన్ పాల్గొన్నారు.

రైతు రుణమాఫీపై ఆంక్షలు వద్దు


సమావేశంలో మాట్లాడుతున్న రామలింగయ్య

చండూరు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెండు లక్షల రైతు రుణమాఫీపై ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య డిమాండ్ చేశారు. సీపీఐ కొండాపురం, పుల్లెంల గ్రామ శాఖ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ 2018 డిసెంబర్ నెల కటాఫ్ డేట్ పెట్టడం వలన 2018 డిసెంబర్ కంటే ముందు రైతు రుణం తీసుకున్న రైతాంగం నష్టపోతారని రైతు రుణమాఫీని తెలంగాణ రైతాంగానికి అందరికీ వర్తింప చేయాలని ఆయన అన్నారు. సమావేశంలో నలపరాజు సతీష్ కుమార్, బొడ్డు వెంకటేశ్వర్లు, బరిగెల వెంకటేష్, దొటి వెంకన్న,ఊషయ్య, చివర్ల లింగస్వామి ,ఇరిగి సంజీవ, కరీం, మందడి వెంకట్ రెడ్డి, బోయపల్లి అంజయ్య, గడ్డం యాదయ్య, ఇరిగి గోపయ్య, గడ్డం మల్లయ్య, శ్రీశైలం, ఐతగోని వెంకటనర్సు, ఇరిగి నారాయణ ఇరిగి వెంకన్న, జనార్దన్, యాదయ్య, భీమరాజు చంద్రమౌళి పాల్గొన్నారు.

ఫొటో ఎగ్జిబిషన్ పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐ నవీన్‌కుమార్

మర్రిగూడ : హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్‌లో ఈనెల 26, 27, 28 తేదీల్లో నిర్వహించే తెలంగాణ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేయాలని ఫొటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు వీసం సుందర్ కోరారు.. శనివారం మండల కేంద్రంలో నాంపల్లి సీఐ నవీన్‌కుమార్, ఎస్‌ఐ రంగారెడ్డి చేతులమీదుగా ఎగ్జిబిషన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శేఖర్, లక్ష్మయ్య, కిశోర్, రవి, నగేష్, రాంబాబు, శ్రీరాములు, దిలీప్, బాషా పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం


చిట్యాల: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

చిట్యాల: మున్సిపాలిటీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం అమ్మమాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఆనంతరం ప్రీప్రైమరి ఏడ్యుకేషన్‌లో భాగంగా ఈసీసీఈ డే కార్యక్రమంలో స్టడి మెటీరియల్‌ను ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు దాడి అరుణ, ఆపర్ణ, బుజ్జమ్మ, జ్యోతి, శోభారాణి, క్రిష్ణవేణి, పుష్పవతి ఆశ వర్కర్ శైలజ పాల్గొన్నారు.

నేడు రుద్రయాగం

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని గోపాలాయపల్లి గ్రామ సమీపాన గల శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో శుక్రవారం సుదర్శన యాగ సహిత రుద్రయాగం పూజలు నిర్వహించనున్నారు. అందులో భాగంగా నేడు నిర్వహించే ప్రత్యేక పూజ పూర్ణాహుతి కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొననున్నట్లు ఆలయ అనువంశిక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



కాసనగోడులో పీఆర్టీయూ సభ్యత్వాలు అందజేస్తున్న నిరంజన్‌రెడ్డి

కేతేపల్లి : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీఎస్ పీఆర్‌టీయూ నిరంతరం కృషి చేస్తుందని ఆసంఘం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో టీఎస్ పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పీఆర్టీయూ కృషి వల్లనే ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు సాధ్యమయిందన్నారు. సంఘం మండల అధ్యక్షులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎ.ఆంజనేయులు, ప్రతినిధులు జి.కుశలవ రెడ్డి, సీహెచ్.వేణుగోపాలరావు, ఎం.నర్సయ్య, వెంటకమోహన్, ఎల్.సత్యనారాయణ, రాపోలు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలి

నల్లగొండ: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోనే పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని టీఎస్‌యుటీఎఫ్ అధ్యక్షుడు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాల్ల వెంకటేశంలు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలను ప్లేస్కూల్స్‌గా మార్చి 3వ తరగతి వరకు నిర్వహించాలనే ప్రభుత్వ ప్రతిపాదనను విరమించుకోవాలని వారు కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న గడ్డం అనూప్‌రెడ్డి

కనగల్ : మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 28మంది లబ్దిదారులకు ప్రభుత్వం నుంచి వచ్చిన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా పేద,మధ్య తరగతి కుటుంబాలకు ఆరోగ్యరీత్యా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మందడి రామ చంద్ర రెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజిరెడ్డి, బిక్షం యాదవ్, జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి, మాజీ సర్పంచులు మెరుగు శివయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవారి ఊరేగింపు


ఆలయంలో వడిబియ్యం పూజల్లో మహిళలు

నకిరేకల్ : నకిరేకల్‌లోని సంతోషనగర్‌లో వెలసి ఉన్న శ్రీకాళికామాత దేవాలయంలో ఆదివారం బోనాల వేడుకలు జరగనున్నాయి. ఈవేడుకల్లో భాగంగా శనివారం కాళికామాత అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని స్థానిక శివాలయం నుంచి డప్పు చప్పుళ్ల,బ్యాండ్ వాయిద్యాలతో ఊరేగింపుగా ఆలయ ధర్మకర్తలు తీసుకవచ్చారు. వేడుకల్లో బ్రహ్మదేవర రవిశంకర్, వార్డు కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, కందాల బిక్షంరెడ్డి, చెవుగోని రాములమ్మ, చెవుగోని రజిత,ఆలయ కమిటి ప్రతినిధులు యల్లపు రెడ్డి యాదగిరెడ్డి, కందాల లక్ష్మీనారాయణరెడ్డి, కోండేటి శ్రీను, గర్రె మురళి, పరమేష పాల్గొన్నారు.

నేత్ర దానం.. ప్రాణదానంతో సమానం

నల్లగొండ టౌన్: నేత్ర దానం ప్రాణ దానంతో సమానమని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ హరినాథ్ అన్నారు. శనివారం లయన్స్ భవన్‌లో నేత్రదానంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. నేత్ర దానం ద్వారా కళ్లు లేని వారికి మళ్లీ కంటి చూపు తెప్పించవచ్చన్నారు. కార్యక్రమంలో పిచ్చయ్య, శంకర్‌రెడ్డి, మందడి అశోక్‌రెడ్డి, గట్టుపల్లి రామకృష్ణ, చిలుకూరు సతీష్‌కుమార్, డాక్టర్లు పుల్లారావు, అనితరాణి, హితేష్, నితీష, రాజేశ్వరి పాల్గొన్నారు.

విద్యాదానం ఎంతో గొప్పది : జాజుల


విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న శ్రీనివాస్ గౌడ్

మునుగోడు: మానవతావాదులు చేసే అనేక రకాల దానాల్లో విద్యాదానం ఎంతో గొప్పదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మునుగోడు మండలంలోని కోతులారం గ్రామ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగ్‌లు, నోట్ పుస్తకాలు, కొంత నగదు సహాయం అందించేందుకు ముందుకు రాగ ఆయన శనివారం పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు కందుల రవికుమార్, కందుల జగదీష్, మాజీ సర్పంచ్ జాజుల పారిజాతసత్యనారాయణ, జాజుల వెంకటేష్, మాజీ ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, కందుల నర్సింహ గౌడ్, జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

‘మూసీ’ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు తదితరులు

కేతేపల్లి: మూసీ ప్రాజెక్టును ఆధునీకీకరించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు డిమాండ్ చేశారు. కేతేపల్లి మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఈనెల 22న మూసీ ప్రాజెక్టు నుంచి మండల కేంద్రం వరకు చేపట్టనున్న పాదయాత్ర కరపత్రాలను శనివారం బొప్పారం గ్రామంలో ఆవిష్కరించారు. ప్రాజెక్టులో పేరుకుపోయిన పూడికను తొలగించకపోవడంతో ప్రాజెక్టులో ఏటేటా నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయి చివర ఆయకట్టు భూములకు నీరందని పరిస్థితులు వచ్చాయన్నారు. కేతేపల్లిలోని 65 నంబర్ జాతీయ రహదారి నుంచి మూసీ ప్రాజెక్టు మీదుగా బీసీ బాలుర గురుకుల పాఠశాల వరకు బీటీరోడ్డు నిర్మించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. పాదయాత్ర మూసీ ప్రాజెక్టు వద్ద ప్రారంభమై బొప్పారం, కాసనగోడు, గుడివాడ, కొర్లపహాడ్ గ్రామాల మీదుగా కేతేపల్లి తహసీల్దార్ కార్యాలయం వరకు చేరుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సీహెచ్ లూర్దుమారయ్య, నాయకులు సుంకరి సత్తయ్య, గుండబోయిన భాగ్యమ్మ, ,నీల సైదులు, చెరుకు రమేష్, యాదయ్య, టంగుటూరి వెంకన్న పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో శనివారం రైతుల లక్ష రూపాయల రుణాల హామీని చేసినందుకుగాను హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకులు కోనేటి యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చిందన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, పట్ల జనార్దన్, బోడ్డు శ్రీను, జనపాల శ్రీను, ఉయ్యాల నరేష్, మర్రి రమేష, పందుల గోపాల్ పాల్గొన్నారు.

రుణమాఫీ సంబరాలు

నకిరేకల్ : నకిరేకల్ మండలం పాలెం గ్రామంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో శనివారం రుణమాఫీ సంబరాలు జరుపుకున్నారు.సీఎం రేవంత్‌రెడ్డి ఫొటోకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఏకుల గణేష్, కల్లేపల్లి విజయ్, పక్కీర్ మల్లారెడ్డి, చింత పున్నయ్య, చింత శివక, సందీప్, నరేష్, బొబ్బలి యాదగిరి, బొల్లం పురుషోత్తం, సతీష్,బందేల యాదగిరి, నోముల వెంకన్న, పెద్దోల్ల లింగయ్య, రాములు, జాని తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ చరిత్రాత్మకం

కనగల్ : సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు రుణమాఫీ నిర్ణయం చరిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి కోమటిరెడ్డి సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందమన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు మందడి రాంచంద్రరెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ గోలి జగాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, గుండెబోయిన భిక్షం యాదవ్, మండల యూత్ అధ్యక్షుడు కూసుకుంట్ల రాజిరెడ్డి, నర్సింగ్ కృష్ణయ్యగౌడ్, గోలి నర్సిరెడ్డి, దేప నరేందర్‌రెడ్డి, బోగరి రాంబాబు, సుంకిరెడ్డి రమణారెడ్డి, పోషమళ్ల లింగయ్య, నర్సింగ్ మురళీధర్‌గౌడ్, గాని నరేష్, బొడ్డుపల్లి శ్రీను, నల్లబోతు శ్రీను, నర్సింహ ఉన్నారు.


సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయకులు


కనగల్ : మాట్లాడుతున్న అనూప్‌రెడ్డి

పీఏసీఎస్‌లో రికార్డుల పరిశీలన


వివరాలు పరిశీలిస్తున్న పరిశీలకురాలు లక్ష్మి

చిట్యాల: పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో ప్రభుత్వం లక్ష రూపాయల లోపు రుణాల మాఫీ చేసిన లబ్ధిదారుల వివరాలను శనివారం జిల్లా సహకార శాఖలో సీనియర్ అసిస్టెంట్, ప్రత్యేక పరిశీలకురాలు లక్ష్మీ లబ్ధిదారుల రికార్డుల వివరాలను పరిశీలించారు. ఇప్పట్టి వరకు రుణాలు మాఫీ అయిన రైతుల వివరాలను, లక్ష రూపాయల లోపు ఉన్నప్పట్టికి రుణాలు మంజూరు కాని రైతుల వివరాలను ఆమె పీఏసీఎస్ కార్యాదర్శి కన్నేకంటి బ్రహ్మాచారిని అడిగి తెలుసుకున్నారు. రైతుల రుణాలు మాఫీలో రైతులకు ఉన్న ఇబ్బందులను తొలగిందుకుగాను తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ కార్యాలయ సిబ్బంది ఉడుతల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బ్యాంక్ ఆఫ్ బరోడా వార్షికోత్సవం

నార్కట్‌పల్లి: ఖాతాదారులకు వేగవంతమైన సేవలు అందించి అందరి మన్ననలు పొందాలని ఎస్ఐ అంతిరెడ్డి అన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా సంస్థ స్థాపించి 117 ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా మండల కేంద్రంలో కొనసాగుతున్న బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకులో వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రజుమంలో ఎస్ఐ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ వెంకన్న, అసిస్టెంట్ బ్యాంకు మేనేజర్ గుగులోతు వీరస్వామి, స్పెషల్ అసిస్టెంట్ చింతపల్లి లింగారెడ్డి, వీరభద్రు, . క్యాషియర్ భొమ్మ ధనలక్ష్మి, మాధవి, బాషపాక మల్లేష్, ఓం ప్రకాష్, నర్సింహ్మాచారి, సుష్మరక్షిత, రవిందర్‌రెడ్డి, సట్టు సత్తయ్య, రామకృష్ణ, శోభ ఉన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

రామగిరి(నల్లగొండ): రూ.2 లక్షల రుణ మాఫీ జీఓను తెలుగులో ఇచ్చినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి తెలుగు భాషా పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు పున్న అంజయ్య శనివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఇక నుంచి వచ్చే అన్ని ప్రభుత్వ జీవోలు తెలుగులోనే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎంకు విన్నవించారు.

పారదర్శకంగా బదిలీల ప్రక్రియ చేపట్టాలి


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం నాయకులు

నల్లగొండ: ఇటీవల చేపట్టిన ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల ప్రక్రియలో అందరినీ సమానంగా చూడాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీల ప్రక్రియలో 46 మంది వార్డెన్లను బదిలీ చేశారని, లాంగ్ స్టాండ్ అయిన ఒకరిని బదిలీ చేయలేదని పేర్కొన్నారు. వారిని కూడా బదిలీ చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం నాయకులు పిట్టల శ్రీనివాస్, కట్టెల శివకుమార్, ధనావత్ అజయ్, అల్లంపల్లి కొండన్న ఉన్నారు.